GSTIN : 03AADCS2193J1ZE
PRABHHANS INDUSTRIES LIMITED
248, Gali Karta Ram, Ghass Mandi, Chaura Bazar, Ludhiana. Contact : 94176-94151, 0161-4617967
E-mail : prabhdayalsantram@yahoo.co.in | Website : www.prabhhansindltd.in

**Date: 13-11-2025**

**To,**

| | |
|---|---|
| **The Manager,**<br>**BSE Limited**<br>**Department of Corporate Services,**<br>**Phiroze Jeejeebhoy Towers,**<br>**Dalal Street, Mumbai – 400001** | **Company Symbol: PRABHHANS**<br>**Script Code: 530361**<br>**ISIN: INE428P01013** |

**Subject: Submission of Newspaper Publication of Standalone (Unaudited) Financial Results for the Quarter ended September 30, 2025.**

**Dear Sir/ Madam,**

This is with the reference to our intimation dated **12th November, 2025**, please find herewith attached copy of Newspaper advertisement for the statement of Standalone (Unaudited) Financial Results for the Quarter ended on **September 30, 2025**, published on **November 13, 2025 as** Regulation 30 and 47(3) read with Schedule III of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 in below newspaper:

1. **"Megha Jyothi" in Telugu (Regional) language newspaper;**

In terms of Regulation 46 of the SEBI (Listing Obligations and Disclosure requirements) Regulations, 2015, the aforesaid financial results are also uploaded on the Company's website at www.prabhhansindltd.in.

This is for your information and records.

**Thanking you,**

**Yours Faithfully**

**For and on behalf of**
**PRABHHANS INDUSTRIES LIMITED**

SATNAM SINGH
Digitally signed by SATNAM SINGH
Date: 2025.11.13 15:30:17 +05'30'

**Satnam Singh**
**Managing Director & CFO**
**DIN: 09526002**

A UNIT OF PRABH DAYAL SANT RAM - HANS RAJ & SONS

For PRABHHANS INDUSTRIES LIMITED

Auth. Signatory

# విషాహారం తిని మరణించిన గొర్రెలకు తగిన పరిహారం చెల్లించాలి.. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

## పెర్కపల్లిలో గొర్రెల పెంపకం దార్లకు పరామర్శ

## 62 కు చేరిన మూగజీవాల మరణ సంఖ్య



ధర్మారం, నవంబర్ : పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పెర్కపల్లి గ్రామంలో విషాహారం తిని మరణించిన గొర్రెలకు తగిన పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించి బాధితులను ఆదుకోవాలని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. నాలుగు మందలలో పెంచుతున్న గొర్రెలు గ్రామ శివారులలోని కోసిన వరి పొలాలలో మేతకు వెళ్లి విషాహారం తిని అస్వస్థతకు గురై ఈ నెల 7, 8 తేదీలలో 42 గొర్రెలు మృతి చెందిన సంగతి తెలిసిందే. అనంతరం నాలుగు రోజుల వ్యవధిలో మరో 20 గొర్రెలు మరణించాయి. దీంతో మూగజీవాల మరణం సంఖ్య 62 కు పెరిగింది. కాగా రాష్ట్ర మాజీ మంత్రి ఈశ్వర్ బాధిత గొర్రెల పెంపకం దారులను బుధవారం వరామర్శించి వారితో మాట్లాడారు.

ఊరి శివార్లలో మేత కోసం వెళ్లి విషాహారం గొర్రెలు మరణించాయని వారు ఈశ్వర్ కు వివరించారు. గొర్రెలను పెంచుతూ ఉపాధి పొందే తాము ఇటీవల అవి పెద్ద సంఖ్యలో మరణించడంతో తాము తీవ్రంగా నష్టపోయామని వారు ఈశ్వర్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వం నుంచి తగిన పరిహారం ఇప్పించాలని వారు ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఇంకా కొన్ని మూగజీవాలు కూడా అస్వస్థత ఉన్నాయని అవి కూడా మరణించే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెలు మరణించిన రోజు వెటర్నరీ అధికారులు వచ్చి మిగతా వాటికి చికిత్స చేశారని ఆ శాఖ సిబ్బంది ఇప్పటికీ కన్నెత్తి చూడలేదని వారు ఈశ్వర్ దృష్టికి తీసుకువచ్చారు. చికిత్సకు మందులు లేవని వెటర్నరీ శాఖ వారు అంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు . దీంతో తాము విధి లేని పరిస్థితు ల్లో మూగజీవాలను కాపాడుకోవడానికి సొంతగా ఖర్చులు పెట్టి మందులు కొని మూగజీవాలకు చేయించుకుంటున్నామని వారు వివరించారు. బాధితులు వివరాలు చెప్పిన అనంతరం ఈశ్వర్ వెటర్నరీ శాఖ జిల్లా జెడీ ఫోన్ లో మాట్లాడారు. విషాహారం తిని 62 గొర్రెలు మరణించినందున వాటికి ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ధర్మారం వెటర్నరీ డాక్టర్ అజయ్ కుమార్ తో మాజీ మంత్రి ఈశ్వర్ ఫోన్ లో మాట్లాడి ఇంకా అస్వస్థత గురైన గురైన మూగజీవాలకు తగిన చికిత్స అందించి అవి కోలుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం బాధిత గొర్రెల పెంపకం దారులతో మాట్లాడిన ఈశ్వర్ పెద్దపల్లి కలెక్టర్ తో మాట్లాడి మరణించిన గొర్రెలకు తగిన పరిహారం అందించడానికి కృషి చేస్తానని ఆయన వారికి అభయం ఇచ్చారు.

**మృతుల కుటుంబాలకు పరామర్శ**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కమ్మర్ ఖాన్ పేట గ్రామంలో బుధవారం పర్యటించి ఇటీవల ఆరోగ్య కారణాలతో మరణించిన పబ్బతి మునెమ్మ, మెంగని రాయమల్లు, లక్ష్మీ కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి మృతుల చిత్రపటాల కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఆయా కార్యక్రమాలలో మాజీ మంత్రి ఈశ్వర్ వెంట నంది మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఏఎంసీ మాజీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి, ఆర్ బి ఎస్ జిల్లా మాజీ సభ్యుడు పూస్కూరు రామారావు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కోమటిరెడ్డి మల్లారెడ్డి ,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, పార్టీ నాయకులు మొట్టె శంకరయ్య, సత్తనవేని నదయ్య, అజ్మీర మల్లేశం, అజ్మీర తిరుపతి,అయిత వెంకటస్వామి, కాంపల్లి చంద్రశేఖర్, ఆవుల శ్రీనివాస్, రాగుల చిన్న మల్లేశం, ఆవుల వేణు, ఉప్పుల శ్రీనివాస్, గుజ్జుల మహేందర్ రెడ్డి, పెట్టెం అంజి, మెంగని అంజయ్య తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిది : డీడబ్ల్యూవో హేమభార్గవి




నర్సాపూర్, నవంబర్ 12 : బాల్య వివాహాలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని డీడబ్ల్యూవో హేమభార్గవి సూచించారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని రైతువేదికలో మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, పిల్లలు, అభివృద్ధిపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా డీడబ్ల్యూవో హేమభార్గవి మాట్లాడుతూ.. బాల్య వివాహాలు జరుగకుండా గ్రామాలు, తండాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బాల్య వివాహాలు జరిగితే అంగన్‌వాడీ, ఆశా, పంచాయతీ కార్యదర్శులదే బాధ్యతని హెచ్చరించారు. మెదక్ జిల్లాను బాల్యవివా హాలు జరగని జిల్లాగా మార్చాలని తెలిపా రు. పిల్లల చేత పని చేయించడం నేరమని, బడీడు పిల్లలు బడిలోనే ఉండాలని తెలిపారు. కిశోర బాలికలకు సంబంధించిన వివరాలు అంగన్‌వాడీ టీచర్ వద్ద ఉండాలన్నారు. కిశోర బాలికలు ఎక్కడ చదువుతున్నారు. ఏం చదువుతున్నారు, ఏం చేస్తున్నారు అన్న విషయం తప్పనిసరిగా సేకరించాలని సూచించారు.

అనంతరం ఎంపీడీవో మధులత మాట్లాడుతూ.. గ్రామాలలో, తాండాల్లో బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీరాంచరణ్ రెడ్డి, ఐసీడీఎస్ మండల సూపర్వైజర్లు సరళ, కవిత, లక్ష్మీనర్సమ్మ, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, ఐకేపీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పదవి కోరలేదు.. సీఎంతో గ్యాప్ లేదు: టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

సీఎం రేవంత్ రెడ్డి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టతనిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తాను చాలా సంతోషంగా ఉన్నానని, మంత్రి పదవి కావాలని తాను ఎక్కడ అడగడం లేదని కూడా ఆయన వివరణ ఇచ్చారు. పార్టీ లో నేను ఆర్గనైజషన్ నుంచి వచ్చాను. పార్టీ అప్పగించే బాధ్యతను నిర్వర్తిస్తాను. నేను మంత్రి వర్గంలోకి వెళ్లాలని ఆరాటపడటం లేదు. నాకు సీఎంతో పాటు మంత్రివర్గం మొత్తం పూర్తిగా సహకారం అందిస్తున్నారు. నాకు, సీఎంకు ఎలాంటి గ్యాప్ లేదు'. అని మహేష్ గౌడ్ చెప్పారు.తెలంగాణలో కూడా ఓటు చోరీ జరిగిందన్న మహేష్ గౌడ్.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు చోరీ చేసి ఎక్కువ సీట్లు గెలిచిందన్నారు. నిజామాబాద్‌లో ఓటు చోరీ చేసినట్లు ఆధారాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీలో ఆధారాలను ఫిరోజ్ ఖాన్ బయట పెట్టాడని, ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తుందనుకోవడం లేదని కూడా టీపీసీసీ చీఫ్ చెప్పారు.

'ఫిరాయింపుల వ్యవహారం స్పీకర్ పరిధిలో ఉంది. దానం నాగేందర్ మా పార్టీ విధానాలు నచ్చి మాతో ప్రయాణిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కెసిఆర్ ఎందుకు ప్రచారం చేయలేదో ఆ పార్టీ నేతలే చెప్పాలి. ఇంపార్టెంట్ వ్యక్తులకు కెసిఆర్ ఫోన్ లు చేసినట్లు మాకు సమాచారం ఉంది. ఢిల్లీలో బాంబ్ బ్లాస్ట్ జరగడం దురదృష్టకరం. ఢిల్లీలో బాంబ్ బ్లాస్టింగ్, కేంద్ర ప్రభుత్వ నిఘా వైఫల్యమని ఆయన అన్నారు.


**ప్రభన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్**

CIN: L70200TG1993PLC016389

నమోదిత కార్యాలయం: ప్లాట్ నెం.270E/A, MCH నెం.985 రోడ్ నెం.10, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ 500033

కార్పొరేట్ కార్యాలయం: ఇంటి నం. 248, కర్తా రామ్ గాలి ఘాస్ మండి, చౌరా బజార్, లుధియానా 141008

ఫోన్ నెం.+91-40-23544558, ఫ్యాక్స్:+91-40-23544558

ఇమెయిల్: seagoldacqa@gmail.com, వెబ్‌సైట్: www.prabhhansindltd.in

**30 సెప్టెంబర్, 2025తో ముగిసిన త్రైమాసిక కాలానికి ప్రభన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క స్టాండ్‌అలోన్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల సంగ్రహం**

(లక్షల్లో మొత్తం) (ఇపిఎస్ మినహా)

| క్ర. సం | వివరములు | ముగిసిన ప్రస్తుత త్రైమాసికం 30.09.2025 (ఆడిట్ చేయనిది) | గత సంవత్సరం ముగిసిన ఇదే త్రైమాసికం 30.09.2024 (ఆడిట్ చేయనిది) | ముగిసిన ఆర్థిక సంవత్సరం 31.03.2025 (ఆడిట్ చేసినది) |
|---|---|---|---|---|
| 1. | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 2,907.13 | 2,159.92 | 8,694.81 |
| 2. | కాలానికి నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంలకు ముందు) | 63.07 | 87.35 | 331.47 |
| 3. | కాలానికి నికర లాభం/ (నష్టం) పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంల తరువాత) | 63.07 | 87.35 | 331.47 |
| 4. | కాలానికి నికర లాభం/ (నష్టం) పన్నుకు తరువాత (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంల తరువాత) | 44.88 | 67.03 | 227.27 |
| 5. | కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (కాలానికి లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం ఆదాయం (పన్ను తర్వాత) కలిగి ఉన్నది) | 44.88 | 67.03 | 227.27 |
| 6. | ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 10/- ఒక్కొక్కటి) | 624.82 | 624.82 | 624.82 |
| 7. | రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) ముందు సంవత్సరం యొక్క బ్యాలన్స్‌షీట్‌లో చూపిన విధంగా | - | - | - |
| 8. | వాటా ఆర్జనలు (రూ.10/- ఒక్కొక్కటి) (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కొరకు) 1. బేసిక్ 2. డైల్యూటెడ్ | 0.72<br>0.72 | 1.07<br>1.07 | 3.64<br>3.64 |

**సూచనలు:**

1. పైన తెల్పిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆతరువాత 11 నవంబర్, 2025న జరిగిన వారి సమావేశం వద్ద డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినది.
2. 30 సెప్టెంబర్, 2025తో ముగిసిన త్రైమాసిక కాలం కొరకు పైన తెల్పిన ఫలితాలు ఆతరువాత జారీ చేయబడిన సంబంధిత నియమావళితో చదువుకొనే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన ఇండియన్ అక్కౌంటింగ్ స్టాండర్డ్ 34 "ఇంటరిమ్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్" (ఇండ్ ఎస్ 34) లో రూపొందించిన గుర్తింపు మరియు మెజర్‌మెంట్ ప్రిన్సిపల్స్ మరియు భారతదేశంలో సాధారణంగా అంగీకరించే ఇతర అక్కౌంటింగ్ ప్రిన్సిపల్స్‌నకు అనుగుణంగా తయారు చేయబడినవి.
3. కంపెనీ ఇండ్ ఎఎస్-108 నిమిత్తం సింగిల్ రిపోర్టబుల్ సెగ్మెంట్‌ను కలిగి ఉన్నది.

తేదీ : 11.11.2025
స్థలం: లుధియానా

ప్రభన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
కొరకు మరియు తరపున
Sd/-
సత్నామ్ సింగ్
మేనేజింగ్ డైరెక్టర్ & CFO
DIN: 09526002



# ఆ కారు డ్రైవర్ డిసెంబర్ 6వ తేదీ కోసం ప్లాన్ వేశాడు..

న్యూఢిల్లీ: ఢిల్లీలోని ఎర్రకోట్ వద్ద కారు పేలుడుకు పాల్పడిన సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ నబీ ప్రణాళికల గురించి మరిన్ని డిటేల్స్ తెలిశాయి. అయితే డిసెంబర్ 6వ తేదీన అతను భారీ కుట్ర ప్లాన్ వేసినట్లు దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. బాబ్రీ మసీదు కూల్చివేత దినం సందర్భంగా డాక్టర్ నబీ భారీ దాడికి ప్రణాళిక రచించినట్లు అధికారులు చెప్పారు. ఢిల్లీ బ్లాస్టుకు చెందిన కేసులో సుమారు 8 మందిని విచారించిన తర్వాత డాక్టర్ నబీ ప్లాన్ తెలిసినట్లు పేర్కొన్నారు. ఫరీదాబాద్ కేంద్రంగా సాగుతున్న అంతర్ రాష్ట్ర వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్‌తో డాక్టర్ నబీకి లింకు ఉన్నట్లు చెప్పారు. పుల్వామాకు చెందిన 28 ఏళ్ల డాక్టర్ ఉమర్ నబీ .. నవంబర్ 10న ఎర్రకోట్ వద్ద కారులో ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు.

360 కేజీల అమోనియం నైట్రేట్ దొరికిన కేసులో డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్‌తో పాటు మరో డాక్టర్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వాళ్ల అరెస్టుతో కంగారపడ్డ డాక్టర్ ఉమర్ నబీ భయంతో ఆత్మాహుతి దాడికి పాల్పడినట్లు అధికారులు చెప్పారు. ముజమ్మిల్‌తో కలిసి డాక్టర్ ఉమర్ 2021లో టర్కీ వెళ్లాడు. ఆ ట్రిప్ తర్వాత అతను రాడికల్‌గా మారినట్లు గుర్తించారు. వాస్తవానికి అకాడమిక్ చదువుల్లో ఉమర్ టాప్‌లో ఉన్నాడు. ఆ ఇద్దరూ టర్కీ ట్రిప్‌లో నిషేధిత జైషే మొహమ్మద్ గ్రూపుకు చెందిన వర్కర్లతో కలిశారు. టర్కీ పర్యటన తర్వాత భారీ పేలుడు పదార్థాలను పోగు చేయడాన్ని ఉమర్ ప్రారంభించాడు. అమోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, సల్ఫర్ సేకరించడం మొదలుపెట్టాడు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న అల్ ఫలాహ్ క్యాంపస్ సమీపంలో వాటిని స్టోర్ చేయడం ప్రారంభించారు.

డిసెంబర్ 6వ తేదీన చేపట్టబోయే ఉగ్ర ప్రణాళిక గురించి తన తోటి వారికి ఉమర్ చెప్పినట్లు సమాచారం ఉన్నది. వెహికల్ బేస్డ్ ఇంప్రోవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్‌లను తయారు చేయడం అతను ప్రారంభించాడు. ఇంటర్నెట్ ఆధారంగా ఐఈడీలను తయారు చేయడం నేర్చుకున్నాడు. దానిలో భాగంగానే ఫరీదాబాద్‌లో 2900 కేజీల పేలుడు పదార్థాలను సేకరించాడు. సోమవారం రాత్రి దాడి చేయడానికి ముందు ఢిల్లీలోని ఓ మసీదులో ఉమర్ మూడు గంటల పాటు గడిపినట్లు తెలుస్తోంది. రామ్ లీలా మైదాన్ సమీపంలో ఉన్న అసఫ్ అలీ రోడ్డులోని మసీదుకు నబీ వెళ్లాడు. అక్కడ అతను మూడు గంటలు గడిపాడు. నమాజ్ చేశాడు. ఇంకా అక్కడ ఏం జరిగిందన్న కోణంలో విచారణ చేపట్టనున్నారు.

అక్టోబర్ 26వ తేదీన కశ్మీర్‌కు ఉమర్ వెళ్లాడు. ఆ టైంలో అతను స్నేహితులు, బంధువులతో గడిపాడు. అక్కడ నుంచి మళ్లీ ఫరీదాబాద్ చేరుకున్నాడు. మరో మూడు నెలల పాటు అందుబాటులో ఉండడం



లేదని అతను వారికి చెప్పినట్లు గుర్తించారు. వీబీఐఈడీ బాంబులను అమర్చిన తర్వాత అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లాలని ఉమర్ భావించినట్లు తెలుస్తోంది. కానీ శ్రీనగర్‌లో జైషేకు మద్దతుగా పోస్టర్లు వెలిసిన ఘటన ఈ కేసులో కీలక మలుపుగా మారింది. అక్టోబర్ 19వ తేదీన జైషేకు సపోర్టుగా పోస్టర్లు వేశారు. దీంతో శ్రీనగర్ పోలీసులు ఈ కేసును లోతుగా విచారించారు. దానిలో భాగంగానే ముజిమ్మల్‌ను అరెస్టు చేశారు. ఆ అరెస్టుతో వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ గుట్టు బయటకు వచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI**

**O.S. NO. 867 OF 2025**

BETWEEN:
KAUKUTLA AVINASH REDDY, and others ........PLAINTIFFS

**AND**

THE TAHSILDAR, & All Concerned .........DEFENDANTS

To,
ALL CONCERNED

**NOTICE**

Please take notice that the Plaintiffs has filed a Suit for declaration declaring the Plaintiffs as Legal Heirs of deceased Late Kaukutla Yadi Reddy, who died on 02-10-2025 against Defendants therein. Upon hearing the Hon'ble Court had issued Summons to the Defendant and the above case is posted on 24-11-2025 to receive any objections of persons opposing.

If any person or persons have any objections, claim or concern of whatsoever against such relief, they may put forth their objections before the Hon'ble Court on **24-11-2025 at 10:30 A.M** either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.

Hence, this **NOTICE**,

**// BY ORDER OF THE COURT //**

**J GOVARDHAN REDDY**
**MD RAHEEM**
**K SHRAVANI**
**Advocate (s)**
**+91-9966789999**
**#104, Monte Cristo Apartments, Vayupuri, Sainikpuri, Secunderabad-94.**

# అభివృద్ధి నిధులను ప్రణాళికాయుతంగా వినియోగించాలి.. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

### మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం



కోరుట్ల, నవంబర్ 12 : కోరుట్ల, మెట్పల్లి మున్సిపాలిటీలకు మంజూరైన రూ.37.40 కోట్ల యూఐడీఎఫ్ అభివృద్ధి నిధులను అధికారులు ప్రణాళికాబద్ధంగా వినియోగించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో కోరుట్ల, మెట్పల్లి మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి నిధులతో చేపట్టనున్న పురోగతి పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని కోరుట్ల, మెట్పల్లి మున్సిపాలిటీలకు ప్రభుత్వం యూఐడీఎఫ్ పథకం రూ.37.40 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. రెండు పట్టణాల్లో రహదారుల అధునీకరణ, డ్రైనేజీలు, కల్వర్టులు నిర్మాణం ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని సూచించారు. పనుల్లో అలసత్వం చూపవద్దన్నారు. అమృత్ ప్రాజెక్టు ద్వారా చేపట్టిన తాగునీటి పైప్ లైన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు.పట్టణాల అభివృద్ధి, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల మెరుగుదలను దృష్టిలో ఉంచుకొని పనులు సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు రవీందర్, మోహన్, డీఈఈలు, పట్టణ ప్రణాళిక అధికారులు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్ వార్డు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

Edited, Printed, Published&Owned by GANJI PADMA.Printed at Sri Datta Sai Graphics,H,No.1-1-651/8, Behind Andhra Bank ATM,Gandhi Nagar, Hyderabad-500080. Published from H.No.#EWS QUTRS-182,Baghlingampally, Hyderabad-500044.(Telangana) Phone:9866405440,9849207364Editor-Ganji Padma e-mail:megajyothi2012@gmail.com RNI.NO.APTEL/2012/47548